సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 21 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# మల్కాజిగిరిలో ఏడు నామినేషన్లు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మూడవ రోజు శనివారం రోజున (7)మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నుండి ఈటెల రాజేందర్, ఈటెల జమున నామినేషన్లు పత్రాలు దాఖలు చేశారు. ప్రజా వెలుగు పార్టీ నుండి లోగరి రమేష్, ధర్మ సమాజ్ పార్టీ నుండి బోయిన దుర్గాప్రసాద్ యాదవ్ , ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పెండ్యాల సాయి వరప్రసాద్, పెసరి కాయల పరీక్షిత్ రెడ్డి, కంటే సాయన్న నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

### మంచి మనస్సున్న రంజిత్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి

- నా తల్లిదండ్రులు, భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్న తను రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తా
- రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- రంజిత్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనదే
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి
- ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకుంటా
- నా గెలుపులో పాలు పంచుకోండి...మీ గెలుపులో నేను పాలుపంచుకుంటా
- చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20): మంచి మనస్సున్న డా.రంజిత్ రెడ్డిని పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోరారు.తన తల్లిదండ్రులు, భార్య, పిల్లల మీద ఓట్టేసి చెబుతున్నని తాను చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.శనివారం వికా రాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికార్ నర్సింగ్‌రావు పంక్షన్‌హాల్‌లో వికారాబాద్ నియోజకవర్గ బుత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

# ఒక్క వర్షానికే...!

## చెరువులు తలపిస్తున్న జల్ పల్లి కాలనీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్20):జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం కురిసిన వర్షానికి కాలనీలు చెరువులు తలపి స్తున్నాయి.ఉదయం గంటసేపు కురిసిన వర్షానికి జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలు రోడ్లన్నీ జలమ యమ య్యాయి. మున్సిపాలిటీ పరిధి 1వ వార్డులో ఎర్రకుంట,ఓవైసీ కాలనీ, శ్రీరామ కాలనీ తదితర ప్రాంతాలు వర్షపు నీటితో చెరువులు తలపి స్తుండ డంతో కాలనీ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు.దీనికి ప్రధాన కారణం జల్ పల్లి మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉండటం. ఎండా కాలం లోనే ఒక్క వర్షానికి ఇంత అవస్థలు చెందుతున్న ప్రజలు,రానున్న వర్షాకాలంలో కాలనీ పరిస్థితి ఎలా ఉండబోతుందని ఆవేదన చెందుతున్నారు అక్కడి ప్రజలు.అధికారులు వెంటనే స్పందించి జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం...నా బలగం



## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వర మేజర్ న్యూస్(ఏప్రిల్ 20): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం నా బలగం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ళ లోక్ సభ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...పార్టీ అధికారంలో లేకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల వలె పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కొంత మంది నాయకులు పార్టీ వీడిన చెక్కు చెదరని క్యాడర్ తో అహర్నిశలు కష్టపడాలని ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఉన్నారని,కార్యకర్తలే నా బలగం.. మిగతా 2లో



## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో

# మరుగుదొడ్ల నిర్వాహణలో అధికారుల నిర్లక్ష్యం

**- వెరసి నిరుపయోగంగా మరుగుదొడ్లు - లక్షల రూపాయల ప్రజాధనం వృధా అంటూ స్థానికుల మండిపాటు**






గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. నిర్వాహణ లేకపోవడంతో కార్పోరేషన్‌లో మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. స్వచ్ఛ భారత్.. స్వచ్ఛ బీజేఎంసీ.. అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఆధునిక ఉచిత మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను నిర్వాహణ మాత్రం చేపట్టడం లేదు. కేవలం ప్రకటనలు చేయించుకొని చేతులు దులిపేసుకుంటున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఉచిత మరుగుదొడ్లను వినియోగించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరుపయోగంగా ఉంచేందుకు ఎందుకు ప్రజా ధనాన్ని వృధా చేసి నిర్మించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ మరుగుదొడ్లు నిర్వాహణ లేకుండా ఇలాగే ఉంటే మరో సంవత్సరంలో కూలిపోయేందుకు సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఉదాసీనత వీడి మరుగుదొడ్లను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

హంగులెందుకు..?

ప్రజల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను నిర్వాహణ చేయనప్పుడు హంగు ఆర్భాటలతో ఎందుకు ఏర్పాటు చేసినట్లు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అడిగే వారు లేరని ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పుకుంటున్న అభివృద్ధి ఇదేనా అని ఎద్దేవా చేస్తున్నారు. కార్పోరేషన్ ప్రధాన కూడలిలో ఉన్న ఈ ఒక్క మరుగుదొడ్డి కాదు ఇలాంటివి మూడు నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల పరిస్థితి కూడా ఇలానే ఉందని స్థానికులు అంటున్నారు. మరుగుదొడ్ల వినియోగంలోకి తేవడానికి కార్పోరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇకనైనా వీటిని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే

# నా బలం...నా బలగం



**మొదటిపేజీ తరువాయి...** నా బల , మీకు ఏ ఆపదొచ్చినా ఏ అర్ధరాత్రి అపరాత్రి అయిన నాకు ఫోన్ చేసినా మెసేజ్ చేసినా మీకు స్పందిస్తానని క్యాడర్ కి ధైర్యం చెప్పారు. చేవెళ్ళ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించినటువంటి బహుజన జాతి బిడ్డ, ముదిరాజ్ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అందరూ పని చేయాలని మీరందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ నుంచి అతి భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించి మన కేసీఆర్ కి చేవెళ్ల పార్లమెంట్ సీట్ను కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలకి పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహాన్ని దశ దిశని నిర్దేశించి ఎవరు కూడా అదే రెపడాల్సిన అవసరం లేదు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించబోతుంది అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్లో ఒక బీసీ అభ్యర్థి ముదిరాజ్ జాతిబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించగానే జాతీయ పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఇప్పటికే చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయం అయి పోయిందని మెజార్టీ కోసం మాత్రమే పోరాడాలని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో తుక్కుగూడ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు జై లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్లు బాదవత్ రవి నాయక్, రెడ్డిగళ్ళ సుమన్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, యూత్ అధ్యక్షులు సామెల్ రాజ్,నాయకులు బాట సురేష్, బేగరి సురేష్, బుచ్చిరెడ్డి, నరసింహ, వీరేశం, శ్రీలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనస్సున్న రంజిత్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తను రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఈ ఎన్నికల్లో ఘట్టిగా పని చేస్తానని వెల్లడించారు. తమ క్యాడర్ కుడా కోప,ద్వేషాలు పక్కనబెట్టి పని చేస్తుందని తెలిపారు. కార్యకర్తల మనుషల్లో ఏమైనా చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే పక్కన బెట్టాలని సూచించారు. కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పాటించి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలకపాత్ర బూత్ స్థాయి కార్యకర్తలని చెప్పారు. ఈ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైన్యంలో పని చేస్తున్నట్టు వ్యవహరించాలన్నారు. కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో రేవంత రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీత వేసిందన్నారు. రైతులకు రుణమాఫీ, మిగిలిన గ్యారెంటీలను అమలు

చేస్తామని హామీనిచ్చారు. కావున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ,వికారాబాద్ నియోజకర్గ ఇంచార్జ్ యాదవరెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రటరీ పి.రాఘువీరారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సనగారి కొండల్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌కుమార్,ఫ్లోర్ లీడర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ద సుధాకర్‌రెడ్డి,బంటారం జడ్పీటీసీ సంతోష రాజు,సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, రత్నారెడ్డి,పిలారం మైపాల్ రెడ్డి,నరోత్తంరెడ్డి,రాంచంద్రరెడ్డి,రాఘవన్‌నాయక్,మండలాల పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి,శంకర్,నర్సింగ్‌నాయక్,నాయకులు చామల రాఘుపతిరెడ్డి,శ్రీనివాస్ ముదిరాజ్,సంతోష్ గౌడ్,సురేష్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

**★రంజిత్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనదేఃరాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి**

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనదేనని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి అన్నారు. రంజిత్‌రెడ్డికి పిలిస్తే పలికే నేతగా పేరుందని అన్నారు. మేమే రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువచ్చి చేవెళ్ల ఎంపి అభ్యర్థిగా నిలబెట్టామని ఆయన తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో లక్షకు పై చిలుకు మెజార్టీ తీసుకురావాలన్నారు. ఎన్నికల కోడ్ వల్లే జిల్లాలో ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోయమన్నారు. త్వరలో ఆరు గ్యారెంటీలు జిల్లాలో పక్కగా అమలు అవుతాయని ఆయన పేర్కోన్నారు. అదే విధంగా త్వరలో ఇందిరమ్మ కమిటీలు వేసి కమిటీల ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. జూన్ చివరి వారంలో సర్పంచులు,ఎంపిటిసిలు,జడ్పీటీసీలు ఎన్నికలు ఉంటాయని ఆయన అన్నారు. అదే విధంగా ఆగస్టు 15వ తేది వరకు రైతులకు రూ. 2లక్షల రుణామాఫీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి బుత్‌లో మెజార్టీ రావాలని,కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. కొండా చెప్పె మాటాలు నమ్మకుండా ఫిలిస్తే పలికే నాయకుడు రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

**★బీజేపీ మత రాజకీయాలు... కాంగ్రెస్ సంక్షేమ రాజకీయం:ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి**

దేశవ్యాప్తంగా బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని... కాంగ్రెస్ మాత్రం సంక్షేమ రాజకీయం చేస్తున్నదని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. పేదల కడుపు నింపాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంటే బీజేపీ విభజన రాజకీయాలు చేస్తూ కల్లోలం సృష్టించాలని యత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాలుగేండ్లు ఇంట్ల పండుకొని ఇప్పుడొచ్చి తాను ఏదో చేస్తున్నాని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తాను మాత్రం ఐదేండ్లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఇంటికి తాను ఆరు గ్యారంటీలు తీసుకువస్తానని చెప్పారు. ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకుంటానని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో నా గెలుపులో మీరు పాలుపంచుకుంటే...స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపులో నేను పాలుపంచుకుంటానని ఆయన స్పష్టం చేశారు.



# నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా...

- ఆరు గ్యారెంటీలు దశలవారీగా అమలు
- విద్యుత్ సమస్య రాకుండా చూస్తాను
- రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం...
- తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ
- రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15న చేస్తాం...
- ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏఫ్రిల్20):కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందిపదేళ్ళు బిఆర్ఎస్ - బిజెపి పార్టీలు ప్రజలకు చేసింది శూన్యం, మోసపూరితమైన మాటలు చెప్పి పదేళ్ళు దేశాన్ని నాశనం చేసింది బిజెపి ప్రభుత్వం కెసిఅర్ కుటుంబం మొత్తం అవినీతి కేసులో జైలుకెల్లడం ఖాయం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శ నివారం తాండూరు మండల పరిధిలోని నారాయణపూర్ గోనూర్ వీరి శెట్టిపల్లి, చంజేస్పూర్ ఎల్మకన్న, ఓగిపూర్ చంద్రవంచ, చిట్టి ఘనపూర్, బెల్కటూర్, చింతామణి పట్నం, పర్వతాపూర్ చెంగోల్ గౌతాపూర్, గ్రామాలలో తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జనే నాగప్ప అధ్యక్షతనలో పార్లమెంట్ ఎన్నికల సమావేశాలు సభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

గతఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటేయ్యడం వల్ల తాండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గెలిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఒక్క ఓటు కాంగ్రెస్ పార్టీకి వేస్తే వందరోజులోనే రాష్ట్రంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారుఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు అబద్ధాలు చెబుతూ మళ్ళీ ఓసారి ఓట్లు అడగటానికి వస్తున్నారని, ఈ సారి మీరందరూ హస్తం గుర్తుకు ఓటేసి ఈ మెసపూరితమైన పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అవినాష్ రెడ్డి, ధారాసింగ్ ఉత్తమ్ చంద్ రాకేష్ మహారాజ్ కర్ణం పురుషోత్తం రావు, రవీందర్ గౌడ్, శోభారాణి రాజు గౌడ్ వెంకటేష్, శ్రీశైలం గౌడ్ మేఘనాథ్ గౌడ్ శ్రీనివాస్ పురుషోత్తం రెడ్డి జగదీష్, రామచంద్రారెడ్డి రాసనం మల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, శరన్ బసప్ప, రాజ్ కుమార్, పండరి, బసప్ప, శ్రీనివాస్ చిన్న నరసింహులు జనప మల్లికార్జున్, నరసింహులు కే మానెప్ప సత్యనారాయణరెడ్డి, పాండురంగారెడ్డి వీరేశం కురువ నరసింహులు వెంకటప్ప బసిరెడ్డి, బసవరాజ్, ఎంపీటీసీ భర్త రాము, శ్రీనివాస్ రెడ్డి, అంగడిపేట్ నరసింహ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కేకే గోపాల్, రఘునందన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, నరసింహులు విజయ్ కుమార్ అంతప్ప సుదర్శన్ రెడ్డి, వెంకటేశం, విజయ్ పటేల్ సత్యనారాయణ రెడ్డి, చంద్రప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు,బూత్ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి అంత్యక్రియలకు ఎస్‌కెఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్20):మర్పల్లి మండల పరిధిలోని కల్కోడ గ్రామానికి చెందిన దోరేటి బందెప్ప తల్లి, దోరేటి అడివమ్మా శనివారం ఉదయం మరణించింది. అట్టి విషయం తెలుసుకున్న ఎస్‌కెఆర్ ట్రస్టు చైర్మెన్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సనగారి కొండల్ రెడ్డి ఎస్ కే ఆర్ ట్రస్టు ద్వారా దోరేటి అడివమ్మా కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం కల్కోడ మాజీ సర్పంచ్ రాచన్న ద్వారా అందజేశారు. అడివమ్మా ఆత్మకు శాంతి చేకూరాలని కల్కోడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్, మాజీ అధ్యక్షులు ఆకంపల్లి రాములు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వెంకట్, ఎస్.వెంకట్, ఎస్.శివకుమార్, సిహెచ్.ఎల్లప్ప నివాళులు అర్పించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 20): దోమ మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోసనం అనసూజ శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో మణికంఠ,లింగయ్య, నర్సింలు,సుభాష్, హరీష్,రవీందర్ రెడ్డి,కృష్ణ, అశోక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్టీ ఓటమికి బాధ్యత వహించి జిల్లా అధ్యక్ష పదవికి ఆనంద్ రాజీనామా చేయాలి

- నన్ను సస్పెషన్ చేసే అర్హత పట్టణ అధ్యక్షునికి లేదు
- కేసీఆర్,కేటీఆర్,హరిష్‌రావుల నాయకత్వంలో బీఆర్ఎస్‌లోనే పనిచేస్తా
- బీఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు భూమోళ్ల కృష్ణయ్య వెల్లడి

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్20): జిల్లాలో పార్టీ ఓటమికి బాధ్యత వహించి జిల్లా అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ రాజీనామా చేయాలని బీఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు భూమోళ్ల కృష్ణయ్య అన్నారు. నన్ను సస్పెషన్ చేసే అర్హత పట్టణ అధ్యక్షునిడు ప్రభాకర్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్,కేటీఆర్,హరిష్‌రావుల నాయకత్వంలో బీఆర్ఎస్‌లోనే పనిచేస్తాని ఆయన స్పష్టం చేశారు.



# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మేడిపల్లిలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం మేడిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ టీటీడీపీ అధ్యక్షుడు కూతాడి నర్సింహా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం కూటమి భారీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు మరో సారి ముఖ్య మంత్రి కావడం అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దోడ్ల భాస్కర్రెడ్డి, వెంకటేష్. గడ్డం లక్ష్మణ్, రాఘువ రెడ్డి, చాంద్పోషా, ఖాధర్ వలీ, శ్రీనివాస్ రెడ్డి, సువర్ణ, ఆమని, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

- ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా స్వీప్ నోడల్ అధికారి డిఆర్డీఓ: సాంబ శివరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,20):
ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి మేడ్చల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి డిఆర్డీఓ సాంబ శివరావు జిల్లా ప్రజలను కోరారు. జిల్లా ఎన్నికల అధికారి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పరిధిలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాల సహాయంతో జిల్లాలో గల ఐదు అస్సెంబ్లీ నియోజకవర్గాలలో స్వీప్ సిబ్బంది సమన్వయంతో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం జరిగినదని ఆయన తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కళాజాత బృందాలు అన్ని అస్సెంబ్లీ నియోజకవర్గాల వారీగా గతంలో అత్యల్ప ఓటింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రదేశాలలో గల స్వయం సహాయక సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు ఇతర అన్ని డిపార్ట్మెంట్ల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ యొక్క సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటింగ్ శాతం పెంపుదల యొక్క ఆవశ్యకతను వివిధ రూపాలలో తెలియపరచినారు. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ. దప్పు బాబు, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే కూకట్పల్లి అస్సెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల పర్వతా నగర్ కాలనీ మరియు కూకట్పల్లి రైతు బజార్ నందు నిర్వహించడం జరిగినది. అలాగే, ఉప్పల్ అస్సెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి శ్రీ. దండెపెల్లి శ్రీనివాస్, సాంస్కృతిక సారధి కళాజాత బృందంచే కల్యాణ్ పురి కమ్యూనిటీ హాల్ నందు వోటింగ్ శాతం పెంపుదల కొరకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలను చైతన్యపరచడం జరిగినది. ఇదే విధంగా జిల్లాలోని కళాజాత బృందాలకు సంబందించిన కళాకారులతో స్వీప్ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ, తేదీ: 12.05.2024 వరకు జిల్లాలోని ఐదు అస్సెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రజలు అత్యధికంగా తమ ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలుసుకుని, తదనుగుణంగా జిల్లా యొక్క ఓటింగ్ శాతాన్ని పెంచటానికి చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా స్వీప్ నోడల్,డిఆర్డీఏ అధికారి సాంబ శివరావు పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహా పున: ప్రతిష్టాపన

పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 20): గ్రామదేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో శనివారం అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ పూన:ప్రతిష్ట,ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# ప్రత్యేకాధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

▶▶ ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించరాదు ▶▶ వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి ▶▶ విద్యుత్ సమస్యల పరిష్కారం, నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి ▶▶ పారిశుద్ధ్య నిర్వాహణ పై కార్యదుర్శులు ప్రత్యేక దృష్టి సారించాలి ▶▶ స్థానిక ఎంపీటీసీల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలి ▶▶ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్






అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) : హయత్‌నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజా సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా సమస్యల పై ప్రస్థావన...గ్రామాల్లో అవసరమైన చోట నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, లోఓల్టేజి సమస్యను అరికట్టి లూజ్ వైర్లనను సవరించి కరెంటు అంతరాయని నివారించాలని పలువురు ఎంపీటీసీలు సభలో కోరారు. గ్రామాలకు రావాల్సిన కృష్ణావాటర్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులను పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేట్టాలని ఆయా గ్రామాల ఎంపీటీసీలు అధికారులను కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని భారీ వర్షాలతో గతంలో గ్రామాల్లో తెగిన చెరువులు, కుంటలకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని పలువురు ఎంపీటీసీలు సభలో విన్నవించారు. మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురౌతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువరు ప్రజా ప్రతినిధులు అధికారుల పై మండి పడ్డారు. గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా కంపెనీలు పారబోస్తున్న రసాయనాలతో భూవాతావరణం నాశనం కావడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సభలో ఆవేదన వ్యక్తం చేశారు. వీటి పైన నిఘా ఏర్పాటు చేసి నింధితుల పై చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలని పలువురు సభలో పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నందున ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించరాదని కోరారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవాలని, ఇంటి అనుమతుల జారీ విషయంలో జరుగుతున్న అవకతవకల పై దృష్టి సారించాలని పలువురు ఎంటీసీలు కోరారు. ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక అధికారులు అలసత్వం వహించరాదన్నారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక బద్దంగా ముందుకెళ్లాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం, నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ పై కార్యదుర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.స్థానిక ఎంపీటీసీల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దేవాదాస్ గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీటీసీలు భీమగౌని భాస్కర్ గౌడ్, కేశెట్టి వెంకటేశ్, బాల లింగస్వామి, చేగూరి వెంకటేశ్, అనితమహేందర్ గౌడ్, లాబణ్యయాదగిరి, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్, ఎంపీఓ వినోద, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నోటిఫికేషన్ వారి జీవితాలతో ఆడుకుంటుందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ అన్నారు. శని వారం రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యాదేశ్ అధ్యక్షతన నాగారంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ ,రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్,జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ. పాపయ్య గౌడ్ పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మరియు పూర్వ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం అనంతరం.... జిల్లా స్థితి తీర్మానం చేయడం జరిగిందివారు మాట్లాడుతూ.. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 150 రోజులు గడుస్తున్న ఉచిత బస్సు తప్ప ఎలాంటి గ్యారెంటీలు అమలు చేయకుండా పార్లమెంట్ ఎలక్షన్స్ కి రావడం పై తీవ్రంగా మండిపడ్డారు... నిరుద్యోగులకు నోటిఫికేషన్లు వేయకుండా వారి జీవితాలతో ఆడుకుంటుందని... అధికారంలోకి రాగానే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిందనీ..24 గంటల కరెంట్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు .మోడీ దేశానికి చేస్తున్న అభివృద్ధి గురించి పల్లె పల్లెను తెలియజేయాలని.... రాబోయేది మళ్లీ రామరాజ్యమేనని.. దానికి మన వంతు కృషి చేయాలని అన్నారు...ఈ యొక్క కార్యక్రమంలో...ఎంపీపీ కుండే.వెంకటేష్ బీ జెవైఎం రాష్ట్ర నాయకులుతరుణ్ రెడ్డి , గణేష్, పాండు , కె భగీరత్, పీ అశోక్, పి శ్రీశైలం ప్రధాన కార్యదర్శిలు బుర. దిలీప్ గౌడ్ రాజ.మల్లేష్ యువమోర్చా జిల్లా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయనగర్ కాలనీలో వృద్ధి అసోసియేట్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సబ్సిడీతో సరుకుల విక్రయం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) : అభ్యుదయనగర్ కాలనీలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ సబ్సిడీ ధరలకు వృద్ధి అసోసియేట్స్ వారు పలు రకాల నిత్యవసర సరుకులు ప్రజలకు అందించడానికి ముందుకు వచ్చారని పర్యావరణ, సామాజికవేత్త నరేందర్‌బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. వృద్ధి అసోసియేట్స్ వారి షాప్ బండ్లగూడ జాగీర్‌లోని టైమ్స్ స్కూల్ దగ్గర ఉందని, ప్రజలు రాయితీ రేట్లకు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు. బియ్యం, సెనగపప్పు, గోధుమపిండి, పలు రకాల పచ్చళ్లను ప్రజలు కొనుగోలు చేయవచ్చన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్యం, వాటర్ లైన్ మెన్ సిబ్బందికి ఉచితంగా గోధుమపిండి, పచ్చళ్లను వారు చేసే పని కోసం కృతజ్ఞతగా సొంత ఖర్చులతో పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

# అకాల వర్షం పంటలకు నష్టం

### వరి 88 ఎకరాలు, మామిడి 8 ఎకరాలు,మొక్కజొన్న 7 ఎకరాలు పంట నష్టం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 19):కందుకూరు మండలంలోని కందుకూరు, దెబ్బడగూడ, కొత్తూర్, గూడూరు, రాచులూరు, ముచ్చర్ల, తిమ్మాపూర్ పలు గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.గంట పాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ఆయా గ్రామాలలో వరి 88 ఎకరాలు, మామిడి 8 ఎకరాలు,మొక్క జొన్న 7 ఎకరాలు పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. శనివారం దెబ్బడగూడ, కొత్తూర్, కందుకూరు గ్రామాలలో పంటలను పరిశీలించారు. కొద్ది రోజులుగా భగభగ మండే ఎండలతో వర్షం కురవడంతో ప్రజలకు కొంత ఉపశమనం లభించింది.

# పల్లి గులాబీలో గుబులు....

### కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్20):జల్ పల్లి గులాబీలో గుబులు మొదలైంది...రోజురోజుకు ఖాళీ అవుతున్న గులాబీ నేతలలో గుబులు పుట్టిస్తూ బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన బిఆర్ఎస్ నేతలు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ గూటికి చేరారు.జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉప సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో కే శ్రీకాంత్,వి నరసింహ,జే ఆంజనేయులు, ఎం మనోజ్ రావు,పి మాణిక్యం,ఏ మనోజ్ కుమార్, ఎస్ వెంకటేష్,కే శ్రీహరి,సంతోష్,మోహన్ లతో కలిసి సుమారు వందమంది బిఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన గుర్తింపు లేదన్నారు.బిఆర్ఎస్ పార్టీలో తమ కాలనీ అభివృద్ధి చెందుతుందని నమ్మి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుంటే పార్టీ నాయకులు కనీసం ఇక్కడ ప్రజలను పట్టించుకోవడంలేదు కదా, పార్టీలో కనీసం గుర్తింపు కూడా ఇవ్వడం లేదన్నారు.అందుకే బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# నిజాయితీ చాటుకున్న సయ్యద్ అజీజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 20): రోడ్డుపై దొరికిన 30 తులాల వెండి గొలుసులు పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. ఈ ఘటన కందుకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. జైత్వారం గ్రామానికి చెందిన ఈర్లపల్లి రాణి శనివారం తమ తల్లిగారి ఇంటి నుండి అత్తగారి ఇల్లైన కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి బయలు దేరే క్రమంలో కందుకూరు మండల కేంద్రంలో ఆటోవెళ్తున్న సమయంలో పర్సు రోడ్డుపై పడిపోయంది. అటు వైపు నుండి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్‌కు 30 తులాల వెండి గొలుసులు ఉన్న పర్సు దొరికింది. వెంటనే పోలీస్‌స్టేషన్ వెళ్లి స్థానిక ఎస్.ఐ శ్రావణ్‌కు అందించి నిజాయితీ చాటుకున్నారు. దీంతో బాధిత మహిళకు పోలీస్‌స్టేషన్‌లో వెండి గొలుసులను అందించారు. దీంతో ఎస్.ఐ శ్రావణ్ అజీజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ పాల్గొన్నారు.

# చేతి గుర్తుకు ఓటేసి గెలిపిస్తే చెంపదెబ్బ కొడుతుండ్రు

● ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ● దేశ ప్రజలంతా మోడీ వైపే చూస్తుండ్రు ● కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిజెపి ప్రభుత్వమే ● ప్రజా ఆశీర్వాద సభలో బీజేపీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి


మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

ధారూర్, మేజర్ న్యూస్ (20 ఏప్రిల్):రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు.ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను చెంప దెబ్బలు కొట్టిందన్నారు.పెన్షన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పాత పెన్షన్లను కూడా సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి,కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలోని కెసిఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందకుండా


కొండా సమక్షంలో బీజేపీలో చేరుతున్న ఇతర పార్టీల నేతలు.

పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాలేకుండా పోయాయన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతానికి పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇక దేశం మొత్తంలో కూడా భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతోందని, మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ మొత్తం ఫిర్ ఏక్ బార్.. మోడీ సర్కార్.. అంటూ నినదిస్తోందని, మన రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఈసారి బిజెపికి ఓటేద్దామని నిర్ణయించుకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ ప్రజా ఆశీర్వాద సభలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ ఇంచార్జ్ రాజు నాయక్,వడ్ల నందు తదితరులు పాల్గొన్నారు.



# సహజ యోగ ద్వారా సమస్యలకు చెక్

● జాతీయ స్థాయి సహజ యోగా వైద్యుల బృందం సూచన




మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): సమాజంలో అనేక సమస్యలతో సతమతమౌతున్న ప్రజలకు సహజ యోగ ఎంతగానో దోహద పడుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇరా జోషి, డాక్టర్ సునీల్, డాక్టర్ మధు రాయ్ పేర్కొన్నారు. సహజయోగ ఆవిష్కర్త శ్రీ మాతా నిర్మలా దేవి శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో సహజయోగ ట్రస్ట్ (తెలంగాణ) ఆధ్వర్యంలో మేడిపల్లిలోని సహజ యోగ ధ్యాన కేంద్రంలో జాతీయ సహజ యోగ వైద్యుల సమావేశం రెండు రోజుల పాటు శని, ఆదివారాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ధ్యాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సహజయోగ సాధన చేస్తున్న దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఆయుర్వేద హోమియోపతి, నాచురోపతి, అల్లోపతి తదితర రంగాల్లో నిష్ణాతులైన సుమారు 100 మంది డాక్టర్లు రెండు రోజుల పాటు జరిగే సమావేశంలో పాల్గొంటున్నారని వివరించారు. వైద్య వృత్తిలో సేవలందిస్తూ సహజయోగ సాధన చేస్తున్న పలువురు డాక్టర్లు ఖరీదైన వైద్యాన్ని సైతం పేదలకు ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. మాతా నిర్మలాదేవి లాహోర్ మెడికల్ కాలేజీలో వైద్య శాస్త్రాన్ని అభ్యసించారన్నారు.

అనేక మంది శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్య సమస్యలతో సతమతమవుతుండడం గమనించి ఎలాగైనా సామాన్య మానవునికి అందుబాటులో ఉండే ఓ చికిత్సా విధానాన్ని కనిపెట్టాలని ఆమె చిన్ననాటి నుంచి తపన పడేవారన్నారు. అందుకు పరిష్కారమే ఆమె ఆవిష్కరించిన సహజయోగం అని తెలిపారు. సహజయోగ సాధన ద్వారా మనిషిలోని అంతర్గత కదలికల ద్వారా వైద్యానికి అంతుచిక్కని అన్ని రకాల అనారోగ్య సమస్యలు తొలగిపోవడమే కాకుండా అతి విలువైన సహజయోగ పూర్తిగా ఉచితమని తెలిపారు. మొట్టమొదటి సారి నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సహజ యోగ వైద్యుల సమావేశం ద్వారా దేశ వ్యాప్తంగా సహజయోగ సాధన చేస్తున్న డాక్టర్లు. తమ సేవలను ఖరీదైన వైద్యం పొందే స్థోమత లేని వారికి ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు సహజయోగ సాధన లో కూడా శిక్షణనిస్తున్నారని పేర్కొన్నారు.

# ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

● వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20):
పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పనిచేసే మండలాల తహసిల్దార్లు, నోడల్ ఆఫీసర్స్, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంట్ టీం తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధన మేరకు పార్లమెంటు ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సమయాత్తం కావాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తదుపరి నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరల స్వీకరణ, తుది జాబితా విడుదల అనంతరం మే 13న పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడకుండా సంబంధిత అధికారులు


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ.

జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

● కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ


ఆర్థిక సహాయం అందిస్తున్న రాజేశ్వరమ్మ.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని సాలెటి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక ట్రస్ట్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న రాజేశ్వరమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వెంకటేష్, మణికంఠ, నర్సింలు, తిరుపతి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపడుచుల వివాహానికి అండగా ఉంటాం

● మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్


వివాహ కానుక అందిస్తున్న మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు బిడ్డల వివాహానికి అండగా ఉంటామని మాజీ సర్పంచ్ శాంతి తులసిరామ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండా అనుబంధ గ్రామమైన పోట్టిగడ్డ తండాలో విస్లావత్ గొమ్లి బాయ్, హనుమంతు కుమార్తె లావణ్య వివాహానికి ఒక క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల మంచి నూనె ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచు బిడ్డల వివాహానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మీ రాము, తండా పెద్దలు శ్రీను నాయక్, తావూరియా నాయక్, మాణిక్ పవర్, చందర్, గోపాల్, యువకులు రాజు, హరిచంద్ర, మోహన్, గోపాల్, వెంకట్, సంతోష్, రాజు,పాండు, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ అందజేత



బాధితులకి ఫోన్ అందిస్తున్న ఎస్ఐ.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):కుల్కచర్ల మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీనివాస్, వెంకటేష్ అనే వ్యక్తులు ఫోన్‌ను పోగొట్టుకోగా పోలీసులు కనిపెట్టి శనివారం స్థానిక ఎస్ఐ అన్వేష్ రెడ్డి చేతుల మీదుగా బాధితులకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ... మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఆధార్‌కార్డు, ఫోన్ ఐఎంఈఐ నంబర్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్ లోకి లాగిన్లై అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. పోర్టల్ ద్వారా మొబైల్ బ్లాక్ చేసి సిమ్‌కార్డులు మార్చిన వెంటనే ట్రేస్ చేసి సమాచారం అందించడంతో వారి వివరాలను తెలుసుకుని ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లు చోరీకి గురైతే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## టిపిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 21)కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృఎద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి అన్నారు. ఆలం ఖాన్ గూడ, చిన్నారెడ్డి గూడ, గాజులగూడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పార్లమెంట్ స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధిస్తే రాష్ట్ర అభివృఎద్ధితోపాటు దేశాభివృఎద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరిగిందని అన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఆదరణ వస్తుందని ఎక్కడ చూసినా ప్రజలంతా కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తామని చెబుతున్నారని స్పష్టం చేశారు. మిగతా హామీలు కూడా ఎన్నికల అనంతరం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎజాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనాథ్ గౌడ్, పాండురంగారెడ్డి, గోపాల్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, శ్రీశైలం, శేరి అనంతరెడ్డి పాల్గొన్నారు.

## మల్లేష్ అన్నను గెలిపించడమే మన లక్ష్యం - మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నను గెలిపించడమే మన లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్, మండలాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు సూచించారు.రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను, దేశం లో అధికారం లో ఉన్న బీజెపి ను ఓడించడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలువునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృఎద్దే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం ఖాయం. కాంగ్రెస్ చేసిన బూటకపు హామీలను ప్రజలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని వాపోయారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం బీఆర్ఎస్ నాయకులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి తాసిల్దార్ కార్యాలయానికి మాజీ ముఖ్యమంత్రి



శంకర్ పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 21) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి శనివారం శంకర్ పల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. జన్వాడలో ఆయనకు 1- 20 ఎకరాల భూమి ఉండగా దాన్ని ఆయన అమ్మి వేశారు. రిజిస్ట్రేషన్ చేసేందుకనీ ఆయన శంకర్ పల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. తాసిల్దార్ సురేందర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం ఆయన నగరానికి వెళ్లిపోయారు. కాగా ఆయన రిజిస్ట్రేషన్ చేసేందుకనీ తాసిల్దార్ కార్యాలయానికి రాగా, కార్యాలయ సిబ్బంది స్థానికులు ఎంతో ఆసక్తిగా ఆయనతో ఫోటోలు దిగారు.

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) : వట్టినాగులపల్లిలోని అమ్మవారి దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ గొర్ల స్వరూప నాగేష్ యాదవ్ దంపతులు



## లయన్స్ జిల్లా వైస్ గవర్నర్‌గా డాక్టర్.మహేంద్ర కుమార్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 20): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు వ్యవస్థాపక అధ్యక్షుడు, భూలక్ష్మీ మెమోరియల్ హస్పిటల్ నిర్వహకులు డాక్టర్. జి.మహేంద్ర కుమార్‌రెడ్డి లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శనివారం నగరంలోని సికింద్రాబాద్‌లో జరిగిన లయన్స్ జిల్లా ఎనిమిదవ వార్షికోత్సవ సమావేశంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ మదన్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొనగా,ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు, పి.ఐ.డి.ఆర్ సునీల్ కుమార్, ఏరియా లీడర్ ఎస్, నరేందర్‌రెడ్డి, దీపక్ భట్టా చార్య, కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహేంద్ర కుమార్‌రెడ్డి పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 84 క్లబ్‌లు, 3 వేలకు పైగా సభ్యులున్న లయన్స్ జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వంగా ఉందని, దీనితో మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేయవల్సిన పనులు ఇప్పటికి చాలా ఉన్నాయని వీలైనంత ఎక్కువ మందికి సేవలు అందించడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్న కిషన్‌రెడ్డి, కందుకూరు క్లబ్ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు తాళ్ల అంజయ్య, బీఆర్.రామ్‌రెడ్డి, జి.దీపారెడ్డి, కార్యదర్శి కంచకూరి వెంకటేశ్వర్లు గుప్త, కొశాధికారి రామన్ బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ తీగల జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాంసహార మార్కెట్లు, షాప్‌లు బంద్

మణికొండ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ః మహవీర్ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్‌లోని మటన్‌షాపులు, చికె న్‌షాపులు, ఫిష్‌మార్కెట్లు ఎలాంటి మాంసాహార మార్కెట్లను ఓపెన్‌చేయడం, అమ్మడం కాని చెయ్యకూడదని ఒకవేళ షాప్స్ తెరిచినట్లయితే కన్సల్డ్ మున్సిపల్ జవాన్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ వచ్చి జరిమాన విధిస్తామని వారు ఓ ప్రకటనలో తెలిపారు.

## పిడుగుపాటుకు గుర్రై ఆవు మృతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20 )ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గుర్రై రైతు డి. సతయ్య కు చెందిన ఆవు మృఎతి చెందింది. విషయం తెలుసుకున్న ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ శనివారం రైతును పమర్శించి రూ . 3వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా సహాయం అందేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ నెంబర్ నరసింహ, హై స్కూల్ మాజీ చైర్మన్ సత్యం, దొడ్డమోని ఈదమయ్య ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ దొడ్డమోని కృఎష్ణయ్య, వెంకటాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బియ్యం అందజేత



అమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20 )మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో నిరుపేద కుటుంబానికి చెందిన నేనావత్.లక్ష్మీ-పాండు నాయక్ కనిష్ట పుత్రిక మాధవి వివాహానికి మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ 100 కేజీల బియ్యాన్ని తండా నాయకుడు విజయ్ రాథోడ్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ మేడిగడ్డ తండాలో ఇప్పటికి సుమారు 38 మంది కుటుంబాలకు తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్ తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, లోక్య నాయక్, సుధాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో బొడ్రాయికి పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20 )మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సము పురస్కరించుకొని ఆకుతోటపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.. ఈ కార్యక్రమంలో ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ, మాజీ సర్పంచ్ శ్రీపతి రజిత శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయికి ప్రత్యేకంగా పూజలు చేశారు. గ్రామస్తులందరూ చల్లగా ఉండాలని ఈ ఏడాది పంటలు సమృఎద్ధిగా పండాలని.. వర్షాలు సరైన సమయంలో కురవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ నర్సింహా, మాజీ హై స్కూల్ చైర్మన్ సత్యం, కమ్మరి రాజు, మల్లేష్, రమేష్, శేఖర్, కర్ణాకర్ రెడ్డి మరిపాకుల యాద్దమ్మ, కమ్మరి గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20 ) ఆమనగల్లు పట్టణానికి చెందిన పిఎసిఎస్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న తలారి మహేష్ తండ్రి తలారి రామలింగయ్య శనివారము మృఎతి చెందారు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, వైస్ చైర్మన్ దోనాదుల సత్యం ఇరువురు పిఎసిఎస్ సిబ్బందితో కలిసి తలారి రామలింగయ్య మృఎతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృఎతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున గంప వెంకటేష్ బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేలు అందజేశారు. అదేవిధంగా వైస్ చైర్మన్ దోనాదుల సత్యం బాధిత కుటుంబానికి రూ. 2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, సీఈఓ దేవేందర్, సిబ్బంది పద్మాకర్ రెడ్డి, సురేష్, భాస్కర్, మహేష్, మహేందర్, గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 22న అంతాయపల్లిలో కాంగ్రెస్ బహిరంగ సభ

- ఆరోజే పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్
- పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు విజయ వంతం చేయాలి
  : సుధీర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, హరివర్ధన్ రెడ్డిల పిలుపు
- బిజెపి సిద్ధాంతాలను పక్కన పెట్టింది....
  అదొక ప్రైవేట్ కంపెనీలా మారిపోయింది
- కాంగ్రెస్ నాయకుల ధ్వజం



సభ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ముఖ్య నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ (ఏప్రిల్ 20)ః సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 22న సోమవారం మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం తూంకుంట మునిసిపల్ పరిధిలోని అంతాయపల్లి ( జిల్లా కలెక్టరేట్‌కు సమీపంలో ) గ్రామంలో మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ ఎన్నికల బహిరంగ సభ నిర్వహించనున్నామని, ఈ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర్ కానున్నారని, ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం మధ్యాహ్నం కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జీ తోటకూర జంగయ్య యాదవ్, జిల్లా డి.సి.సి అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి లు ఇతర నాయకులతో కలిసి బహిరంగ సభ నిర్వహించనున్న అంతాయపల్లి లోని సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 22న, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని, ఆమె నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఇక్కడే బహిరంగ సభను నిర్వహించ నున్నామన్నారు. ఈ బహిరంగ సభకు లక్ష మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, వారు వెల్లడిస్తూ, ఇందులో ఒక్క మేడ్చల్ నియోజక వర్గం నుంచి 50 వేల మందిని, మిగిలిన ఆరు నియోజక వర్గాల నుండి మరో 50 వేల మందిని తరలించనున్నామన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్య రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన నున్నందున ఈ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. డి.సి.సి ప్రసిడెంట్ హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు అందుకు మేము కూడా



మీడియాతో మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్

ఆహ్వానిస్తున్నాం. 6 గ్యారంటిలతో ఓట్లు వేశారు. 100 రోజుల్లో ఐదు అమలు చేశాం. బీజేపీ మతం పేరుతో ఓట్లు దండుకోటానికి వస్తుంది...తెలంగాణకు ఏమీ చేసింది లేదన్నారు. ఇక్కడ విద్వేషాలు శృష్టించలేరు. పట్నం మంత్రిగా పనిచేశారు. వాటిని గెలిపించేందుకు గట్టిగా కృషి చేస్తాం. రాష్ట్రం అభివృద్ధికి కాంగ్రెస్ కు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**బిజెపి సిద్ధాంతాలను పక్కన పెట్టిందిః డి.సి.సి అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి**

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డి.సి.సి ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... అటల్ బిహారీ వాజ్ పాయ్ నాటి బిజెపికి ఇప్పటి నరేంద్ర మోడీ, అమిత్ షా ల బిజెపి కి చాలా తేడా ఉందన్నారు. ఇప్పుడు బి.జె.పి కి ఒక సిద్ధాంతం అంటూ లేదని, అధికారమే పరమావధిగా, అదొక ప్రైవేట్ కంపనీలా మారిపోయిందని దుయ్యబట్టారు. అది మతాల మధ్య చిచ్చు పెట్టి, రెచ్చగొట్టి, ఓట్లు దండుకుని అధికారానికి రావాలని చూస్తున్నదని విమర్శించారు. బి.జె.పి రాష్ట్రానికి చేసిన సేవ ఏముందో, ఒక్క ప్రాజెక్టు నైనా తీసుకువచ్చిందా అని ఆయన నిలదీశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచింది బి.జె.పి కాదా అని హరి వర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అంబానీ, అదానిల కోసమే బిజెపి ట్యాంపరింగ్ చేసి అధికారంలోకి రావటానికి ప్రయత్నిస్తోందని, అయితే ఈ సారి కేంద్రంలో కాంగ్రెస్, ఇండియా కూటమిదే గెలుపన్నారు.

**పెరుగుతున్న చేరికలుః మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి:**

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారానికి వచ్చాక పార్టీలోకి మేడ్చల్ జిల్లాలోని బి.ఆర్.ఎస నాయకులు, ప్రజా ప్రతినిధుల చేరికలు పెరిగాయన్నారు. ఇక్కడి నుంచి కాంగ్రెస్ ఎం.పీ అభ్యర్థికి 50 వేలు మెజారిటీ సాధించి పెడుతామన్నారు. టెలిఫోన్ టాపింగ్ చేసి, అవినీతికి పాల్పడ్డ వారికి శిక్ష అనుభవించక తప్పదని ఆయన వ్యాఖ్యానించారు.

**పట్నం సునితా మహేందర్ రెడ్డి ని గెలిపించి తీరుతాంః వజ్రేశ్ యాదవ్**

:మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... పట్నం సునీతా మహేందర్ రెడ్డిని ఇక్కడి నుంచి అత్యధిక మెజారిటీ తో గెలిపించి తీరుతామన్నారు. టి.ఆర్.ఎస నుంచి ఎంతో మంది కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు బి.ఆర్.ఎస ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన చెబుతూ, ఈ ప్రాంతంలో సునితా రెడ్డి కి బ్రహ్మాండమైన మెజారిటీ వస్తుం దన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి గట్టుగా పనిచేసి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ ఎ – బ్లాక్ అధ్యక్షు లు మహేష్ గౌడ్, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, తూం కుంట మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కాలేష్, కౌన్సి లర్ మధుసూధన్ రెడ్డి, తూంకుంట మునిసిపల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మురళీ గౌడ్, రవీందర్ గౌడ్, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపాలిటీలో నెలకొని ఉన్న సమస్యలపై గళమెత్తిన బీజేపీ

- ఆఫీస్‌ల ముందు ఆందోళనకు దిగిన నేతలు



నిరసనకు దిగిన బీజేపీ పార్టీ శ్రేణులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ః తాండూరు మున్సిపాలిటీ లో నెలకొని ఉన్న వివిధ సమస్యలపై బీజేపీ పార్టీ కి చెందిన నేతలు కార్యకర్తలు శనివారం నాడు ఆందోళనకు దిగారు కరెంట్, పారిశుధ్యం, నీటి సమస్యలు పరిష్కరించాలి అని మున్సిప్, కరెంట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ సమస్య తీవ్రంగా ఉన్నదని,భయంకరంగా దోమల బెడద ఉంది అని అన్నారు తాండూరు లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు కుప్పలుగా ఉంటుంది అని అన్నారు పట్టణములో ప్రధాన రహదారుల తొ పాటు మిగితా ప్రాంతాల్లో లైట్లు వెలుగడం లేదు అని ఎక్కడ చూసినా మంచి నీటి సమస్య ఉన్నదని వారు మండి పడ్డారు ప్రతి రోజూ ఉదయం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు నీటి సరఫరా చేయాలి అని వారు డిమాండ్ చేశారు హద్దు పద్దు లేకుండా కరెంట్ కోతలు ఉన్నాయని అన్నారు ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి నేతలు మల్లేశం, జుంటి పల్లీ వెంకట్, దోమ కృష్ణ, కౌన్సిలర్ లలిత, నేతలు కిరణ్, రాజు, తాంద్ర నరేష్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు

- కుల్కచర్ల ప్రత్యేక అధికారి మురళీధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



మిషన్ భగీరథ నీరు పరిశీలిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ఃఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కుల్కచర్ల ప్రత్యేక అధికారి మురళీధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీరు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సమీపించడంతో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఒక్కరికి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20)ః జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి తెలిపారు.జిల్లాలో పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం ఆయన జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల దృశ్య జిల్లాలో ఎలాంటి అలజడులు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా, ఓటర్లకు ఎవరి బెదిరింపులు లేకుండా ప్రశాంతంగా వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా చూడాలని తెలిపారు. చెక్ పోస్ట్ లలో తనిఖీలు మరింత పటిష్టం చేయాలనీ, మద్యం, డబ్బులు, ఓటర్లకు ప్రలోబలకు గురిచేసే వస్తులపైన ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికలలో ఇబ్బందులను సృష్టించే వారిపైన బైండోవర్ చేయాలనీ, ఏవైనా పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూ ఉంటే వెంటనే పూర్తి చేయాలనీ, ఎన్నికల సందర్భంగా జిల్లాకు వచ్చే కేంద్ర బలగలతో సమన్వయం తో కలసి పని చేయాలనీ, తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న సున్నితమైన, అతిసున్నతమైన విషయాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని ఆయన తెలిపారు.అనంతరం ఆయన పోలీస్ స్టేషన్స్ నందు నమోదు అయినా కేసుల పైన సమీక్షా నిర్వహించారు.ముందుగా పోలీస్ స్టేషన్స్ లలో నమోదు అయినా కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తిచేయాలనీ, కోర్ట్ అధికారులతో ఇప్పటి కప్పుడు సమన్వయం మీటింగ్ లు ఏర్పాటు చేసి కేసులలో ఎక్కువగా శిక్షలు పడేవిదంగా చూడాలని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపైన ప్రత్యేక నిఘా పెట్టాలని, డ్రాంక్ అండ్ డ్రైవ్,ఎంవి యాక్ట్, బహిరంగ ప్రదేశాలలో మధ్యపానం సేవించే వారిపైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదల నివారణలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో వికారాబాద్, తాండూరు, పరిగి డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి,బాలకృష్ణరెడ్డి,కరుణాసాగర్ రెడ్డి,ఏఆర్ డీఎస్పీ వీరేష్,జిల్లాలోని సీఐలు, ఎస్‌లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు.

# కొత్తపల్లిలో మేత జొన్న తినడంతో 21 గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 20)ః దోమ మండల పరిధిలో ని కొత్తపల్లి గ్రామానికి చెందిన బట్టల శీనయ్య గోర్లు శుక్రవారం మేత జొన్న మేయడంతో 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం వెటర్నరీ డాక్టర్ ఆనంద్ తెలపడంతో వెంటనే గ్రామాన్ని సందర్శించి మిగిలిన గొర్రెలకు చికిత్స అందించారు. చనిపోయిన గొర్ల విలువ సుమారు 3 లక్షల వరకు ఉంటుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందజేశామని డాక్టర్ ఆనంద్ తెలిపారు. గొర్రెలు మరణించడంతో తాము సుమారు మూడు లక్షల నష్టపోయామని వెంటనే ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. ఈ విషయం తెలిసిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్లొల్ల రామచంద్రారెడ్డి కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించారు.

# శేరిలింగంపల్లి కొండాపూర్‌లో ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చేయి గుర్తుకు ఓటు వేసి మరోసారి తనకు చేవెళ్ల ఎంపీగా అవకాశం ఇవ్వాలని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ఓటర్లను కోరారు.శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిదిలోని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, అమర్ సొసైటీలోని పలు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరవున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగ య్యాయని, కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయం : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) : ప్రధాని నరేంద్రమోడీని దేశ ప్రజలందరూ విశ్వసిస్తున్నారని చేవెళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కోకాపేట్ రాజపుష్ప అట్రియా గేటెడ్ కమ్యూనిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లడుతూ.. దేశ సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో దేశ ప్రజలందరికీ ప్రధాని మోడీపై అనంతమైన విశ్వాసం, నమ్మకం ఉన్నాయన్నారు. ఆ నమ్మకం, విశ్వాసమే ఆయనను మూడవ సారి ప్రధానమంత్రి చేస్తుందని భీమా వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంతో జీవించడానికి నరేంద్రమోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కార్పొరేటర్ ఆదిత్య, పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రదీప్, గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ సురేష్, మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలి

- చేవెళ్ల పార్లమెంట్ వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్ ర



సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్ ర



మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్ ర.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20):పార్లమెంటు ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాకు నియమించబడిన వ్యయ పరిశీలకుడు, ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ ర అన్నారు. లోక్ సభ ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి రాజీవ్ చావ్ ర శనివారము జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పి కోటి రెడ్డి, జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏంసిసి, ఎన్జిఆర్ఎస్, ఎలక్షన్ కంట్రోల్ రూమ్, సివిజిల్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వికారాబాద్ జిల్లా లో జరిగే ఎన్నికల ఏర్పాట్లు, ఓటరు జాబితా, ఎఫ్ఎస్టి, విఎస్టి, వివిటి ఎస్ఎస్టి టీమ్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యయ పరిశీలకులకు వివరించారు.అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని ఆదేశించారు.అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రే నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్ మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో చేసిన ప్రకటనలకు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని సోషల్ మీడియాపై పటిష్టంగా నిఘా ఉండాలన్నారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ లు వసుచంద్ర, శ్రీనివాస రావు, జడ్పి సిఇఓ సుధీర్, డిఆర్డిఏ శ్రీనివాస్ అన్ని టీంల నోడల్ అధికారులు, ఎం.సి.ఎం.సి టీం, అకౌంటింగ్ టీం సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి

- క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం



పూడూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ః క్రీడలతో మానసిక శారీరక,వికాసం పెంపొందుతుందని డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం అన్నారు మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో రాకంచర్ల మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుమారుడు రితిక్ రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుమారుడు సిద్ధార్థ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ఎంపీటీసీ లక్ష్మణ్ డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, అజీమ్ పటేల్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి,శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, అయూబ్ ఖాన్, శ్రీనివాస్ యువ నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్ మెయిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి సెల్ కన్వీనర్‌గా సునీత సంపత్ నియామకం

- తాండూరుకు చెందిన సునీత సంపత్‌కు దక్కిన గౌరవమైన పార్టీపోస్ట్
- పార్టీ పెద్దలకు ధన్యవాదాలు చెప్పిన సునీత సంపత్



తాండూరు,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 20)ఃవికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బి.సునీత సంపత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర(ఓబిసి) కన్వీనర్ గా ఆ పార్టీ నియమించింది.ఈ మేరకు శనివారం నాడు నియామకం ఉత్తర్వులను రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ జారీ చేశారు.తాండూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రముఖ డాక్టర్ ఐన డాక్టర్ సంపత్ కుమార్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఐన సునీత సంపత్ కు పార్టీకి చెందిన రాష్ట స్థాయి గౌరవమైన పోస్ట్ దక్కింది. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సునీత సంపత్ కుమార్ కుటుంబానికి పార్టీ పదవీ దక్కడంతో పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.తమకు పదవి రావడానికి కృషి చేసిన పార్టీ పెద్దలైన మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి,గడ్డం ప్రసాద్,ఓబీసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ తోపాటు ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి లు,తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన పలువురు నేతలు,ప్రజాప్రతినిధులు సునీత సంపత్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

కెఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం మేజర్ న్యూస్ (ఏప్రిల్20): బిఆర్ఎస్ నాయకు లు బిఆర్ఎస్ పార్టీని వీడి కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని కేఎల్ఆర్ క్యాంప్ ఆఫీస్ లో మహేశ్వరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నా యకులకు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. టిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది . కాంగ్రెస్ పార్టీలో చేరిన టింగిరి కరి మక్కాజి, ఏపూరి రాజు, గోల్కొండ సర్వయ్య కౌకుంట్ల శ్రీనివాస్ అల్లే సత్యనారాయణ కూన వెంకటేష్ అల్లే శివరాజ్ అల్లే బాలేష్ కడమోని ఆనందం గుర్రం బాలయ్య ,అల్లే ఈశ్వర్ అల్లే లింగం ,వద్ది వెంకటేష్ టింగిరి కరి ప్రశాంత్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కూన యాదయ్య మహేష్ ని ఇంచార్జ్ ఎంపీపీ సునీతఆంధ్య నాయక్ ,వత్తుల రఘుపతి బంగారు గల్లా లాజర్ అల్లే కుమార్ గద గూటి జంగయ్య ఏపూరి నర్సింహ్మా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మోడీపైనే ప్రజలందరికీ విశ్వాసం

★చేవెళ్ల బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20)ః ప్రధాని నరేంద్ర మోడీపైనే దేశ ప్రజలందరికీ విశ్వాసం ఉందని బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కోకా పేటలో నిర్వహించిన రాజ పుష్ప అట్రియా గేటేడ్ కమ్యూనిటీస్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ, అభివృద్ధి విషయంలో దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోడీపై అనంతమైన విశ్వాసం, నమ్మకం ఉన్నాయన్నారు. ఆ నమ్మకం విశ్వాసమే ఆయనను మూడోసారి ప్రధానమంత్రి చేస్తుందని దీమా వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంతో జీవించడానికి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో దేశంలోని వేలాది గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం జరిగిందని ప్రజలంతా గౌరవంగా జీవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.బ్యాంకులో ఏకీకరణ, జన్ ధన్ యోజన వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలను ఆర్థిక అభివృద్ధిలో భాగం చేశారన్నారు. మోడీ అనుసరించిన ఆర్థిక విధానాలతో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు పీకల్లోతు నష్టాల్లో మునిగిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఇవాళ వేలాది కోట్ల రూపాయల లాభంతో నడుస్తున్నాయని తెలిపారు. సామాన్యులు కూడా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి మోడీ ముందు చూపు మార్గ దర్శకత కారణమన్నారు. ఇవాళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక



వ్యవస్థగా భారత్ నిలవడానికి మోడీ చేసిన కృషి అనంతమన్నారు.

★క్లారిటీ లేని కాంగ్రెస్..

కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాల వైరుధ్యాలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కామన్ సివిల్ కోడ్, అయోధ్య రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్, కాశ్మీర్ విషయంలో ఆ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. చివరికి లిక్కర్ స్కాం కేసులోనూ కాంగ్రెస్ అధిష్టానం ఒకలా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరోలా ప్రకటనలు చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కానీ భారతీయ జనతా పార్టీపై తప్పుడు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఆయన ఆరోపించారు. దేశంలోని మతాలను కులాలను ప్రజలను ఒకే భావంతో చూస్తున్నా ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని ఆయన చెప్పారు.

★సమాజ సేవకే రాజకీయాల్లోకి..

సమాజంలోని అంతరాలను చూసే తాను రాజకీయాల్లోకి వచ్చానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.సక్సెస్ఫుల్ బిజినెస్ మాన్ గా పేరు తెచ్చుకున్న తాను రాజకీయాల్లోనూ సక్సెస్ అయ్యాను అన్నారు. తాను తొలిసారిగా లోక్ సభకు ఎన్నికైన సమయంలో సుమారు వందకు పైగా లోక్ సభలో ఉపన్యాసాలు ఇచ్చానన్నారు. 200 సార్లకు పైగా పార్లమెంట్ లోని వివిధ కమిటీల ముందు తన అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తన మరోసారి చేవెళ్ల ప్రజలంతా ఆశీర్వదించి లోక్ సభకు పంపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కార్పొరేటర్ ఆదిత్య, పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రదీప్, గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ సురేష్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర



ముస్తాబైన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం.



కోటపల్లి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): నేటి నుండి గురువారం వరకు కోటిపల్లి సమీపంలోని బుగ్గపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా నేడు ఆదివారం నుండి జాతర మహోత్సవం ప్రారంభం కానుందని ఆలయ ధర్మకర్త మహేందర్ రావ్ దేశ్ముఖ్ తెలిపారు. ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారని, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నేడు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పల్లకి సేవ, ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు ఎల్లమ్మ వీధి నాటకం జరుపబడుతుంది. 22వ తేదీ సోమవారం రాత్రి 9 గంటలకు పల్లకి సేవ, 23వ తేదీ ఉదయం 9 గంటలకు అభిషేకము, 11 గంటలకు అన్నదాన కార్యక్రమం, రాత్రి 9 గంటలకు రథోత్సవం, రాత్రి 9:30 గంటలకు ఎల్లమ్మ వీధి నాటకం, 24వ తేదీ ఉదయం 11 గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, సాయంత్రం దీపార్చన, రాత్రి 9 గంటలకు పల్లకి సేవ, లంక దహనము, రాత్రి 9:30 గంటలకు ఎల్లమ్మ నాటకం, రాత్రి 9 గంటలకు పల్లకి సేవ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## పురుగుల మందు సేవించి వివాహిత మృతి




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ః పురుగుల మందు సేవించి వివాహిత మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని కుసుమ సముద్రం గ్రామానికి చెందిన షబ్బీర్ కుమార్తె సమీనా బేగంను 6 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కి చెందిన జాఫర్ షరీఫ్ కు ఇచ్చి వివాహం చేశారు. కాగా అప్పటినుండి సంతానం కలగకపోవడంతో ఎప్పుడు బాధపడుతూ ఉండేది.

ఈనెల 14న కుసుమ సముద్రం రావడం జరిగింది. ఈనెల 17న గుర్తుతెలియని క్రిమిసంహారక మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి షబ్బీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

# ప్రచారాన్ని హోరెత్తిస్తున్న కొండా సంగీతా రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న కొండా సంగీతారెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20): చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు గేటెడ్ కమ్యూనిటీ సొసైటీలతో వరుస సమావేశాలు నిర్వహించారు. మంజీరా డైమండ్ టవర్స్, పాపిరెడ్డి కాలనీలో పర్యటించిన ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. అక్కడి సొసైటీ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థంతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తున్నారన్నారు. తన భర్త ఎంపీగా ఉన్న కాలంలో చేవెళ్లలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు నగర శివారులో అనేక అభివృద్ధి పనులను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బాలికల విద్యాభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చేవెళ్ల పరిధిలోని 230 ప్రభుత్వ పాఠశాలలో తన సొంత డబ్బుతో ప్రతిరోజు పరిశుద్ధ పనులు చేపడుతున్న విషయాన్ని కొండా సంగీతా రెడ్డి కమ్యూనిటీ సభ్యులకు వివరించారు. ఓపెన్ బోర్ల ద్వారా చిన్న పిల్లల మరణాల నివారించేందుకు తానే స్వయంగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ విధానాన్ని చేపట్టినట్లు ఆమె చెప్పారు. మరోసారి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా నగర అభివృద్ధి, నీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని కొండా సంగీతా రెడ్డి సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు తెలంగాణ మహిళలు, చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి వారి అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి కొండా సంగీతా రెడ్డి వారికి వివరించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లికి సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండే నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

● కొండా సంగీత రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న కొండా సంగీతారెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్20)ఃనిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాత్రమేనని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి అన్నారు. శనివారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ లోని మై హోమ్ నవద్వీప, ఫార్చున్ టవర్స్, డి యెస్ ఆర్ ఫార్చున్, అస్పైర్ గేటేడ్ కమ్యూనిటీస్ మీటింగ్ లలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.... కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తారని ఆమె చెప్పారు. చేవెళ్లలో మరోసారి గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో స్థానిక సమస్యల అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. మే 13ను హాలిడే కాకుండా పోలింగ్ డేగా భావించాలని ఆమె కోరారు. ఆ రోజున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి వచ్చి భారతీయ జనతా పార్టీకి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. బలమైన దేశంగా భారతదేశం విలసిల్లడానికి ప్రజలంతా బిజెపిని గెలిపించాలని కోరారు. మరోసారి నరేంద్ర మోడీ దేశానికి ప్రధాని కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ ల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చారని కానీ ఆ గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని కొండా సంగీతారెడ్డి ఆరోపించారు. ఈ సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజా సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

